# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 328 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.27.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఏపీలో ఆన్లైన్ బెట్టింగ్ ఆపేందుకు ప్రత్యేక చట్టం సీఎం చంద్ర బాబు




అమరావతి నివాస్ న్యూస్ మార్చ్ 26

ఏపీలో నేరాలను తగ్గించడానికి అధునాతన టెక్నాలజీని వాడుకోవాలని పోలీసులకు సీఎం చంద్రబాబు సూచించారు. నేరాలు అదుపులో లేకుంటే ప్రభుత్వ విశ్వసనీయతను ప్రశ్నించే పరిస్థితి వస్తుందని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ను ఆపేందుకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని తెలిపారు. 'నేరస్థులు తెలివిగా సాక్ష్యాలను మాయం చేస్తారు. వైఎస్ వివేకా హత్య కేసు దీనికి ఉదాహరణ. అందుకే ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణలో జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు.

## మద్యం కుంభకోణం కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం ఇంట్లో సీబీఐ సోదాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌పై మద్యం కుంభకోణం ఉచ్చు బిగుస్తోంది. తాజాగా ఆయన ఇంట్లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీ మద్యం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్ ద్వారా నిందితులు సుమారు రూ.2వేల కోట్లు లబ్ధి పొందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. మద్యం అమ్మకాల వరకు ప్రతి విభాగంలో పెద్ద ఎత్తున్న లంచాలు ఆశచూపి పూర్తి మద్యం సరఫరా వ్యవస్థను అన్వర్ తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మద్యం సరఫరా చేసే కంపెనీల నుంచి కేస్‌పై (మద్యం బ్రాండ్ ఆధారంగా) రూ. 75 నుంచి రూ. 150 కమిషన్ వసూలు చేయడంతోపాటు ప్రైవేటుగా నకిలీ మద్యం తయారుచేసి, వాటిని ప్రభుత్వ దుకాణాల్లో విక్రయించి 30 నుంచి 40 శాతం కమిషన్ పొందాడని ఈడీ ఆరోపించింది. అలా, 2019 నుంచి 2022లో సుమారు రూ. 1,200 నుంచి రూ. 1500 కోట్లు అక్రమంగా సంపాదించినట్లు గుర్తించింది. 2022లో ఐఏఎస్ అధికారి అనిల్ తుటేజాపై ఐటీశాఖ దాడులతో ఈ కుంభకోణం వెలుగు చూసింది.

## సీఎం, మంత్రులకు ఈసీ షాక్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 26

రంజాన్ పండగ వేళ.. సీఎం, మంత్రులకు ఈసీ షాకిచ్చింది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సీఎం రేవంత్రెడ్డితోపాటు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు రంజాన్ వేడుకల్లో పాల్గొనడానికి అనుమతి లేదని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండడంతోఈనిర్ణయంతీసుకున్నట్లుఈసీతాజాగా ఒక ప్రకటనలో వెల్లడించింది.


## అమరావతి రెండోరోజు కొనసాగుతున్న కలెక్టర్ల సమావేశం




అమరావతి నివాస్ న్యూస్ మార్చ్ 26

సమావేశంలో తెలంగాణ ఎం.ఎల్.ఎకూనంనేని వ్యాఖ్యల ప్రస్తావన ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో.. టూరిజంపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన కూనంనేని కూనంనేని వ్యాఖ్యలపై సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు ఏ ఇజం లేదని నాడు నాపై విరుచుకుపడ్డారు నా ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది ఇప్పుడు అంత సమయం లేదు-సీఎం చంద్రబాబు త్వరగా ప్రాజెక్ట్‌లు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలి-సీఎం చంద్రబాబు రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు.. టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి-సీఎం టూరిజం అభివృద్ధిపై కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలి-సీఎం

## దేవాలయాలు ఇతరప్రార్థన మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జిఎస్టి ఉండదు



ఢిల్లీ /హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26

దేవాలయాల్లో, ఇతర ప్రార్థన మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై ఎలాంటి జీఎస్టీ ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆమె లోక్‌సభలో 'ఆర్థిక బిల్లు-2025'పై ప్రసంగించారు. ప్రసాదంపై జీఎస్టీ ఉండదని, అదేవిధంగా ఆన్‌లైన్ ప్రకటనలపై డిజిటల్ పన్నును రద్దు చేస్తున్నట్లు తెలిపారు. 2017లో జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాల్లోనూ ప్రసాదాలపై జీఎస్టీ ఉండదని, అయితే.. వాటి తయారీకి వినియోగించే ముడిపదార్థాలు పంచదార, నెయ్యి వంటి వాటిపై యథావిధిగా పన్ను ఉంటుందని పేర్కొన్న విషయం తెలిసిందే..! కాగా.. బడ్జెట్(ఆర్థిక బిల్లు-2025)ను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. రాజ్యసభ కూడా దీన్ని ఆమోదిస్తే.. 2025-26 బడ్జెట్ ప్రక్రియ పూర్తవుతుంది.

## బి ఆర్ ఎస్ హయాంలో విద్యాశాఖ దుస్థితిని కెసిఆర్ మనవడే ప్రపంచానికి చెప్పాడు మంత్రి సీతక్క కామెంట్

### విద్యపై బి ఆర్ ఎస్ ప్రభుత్వం చూపిన నిర్లక్ష్య ధోరణిని అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టిన కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 26

కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్కఈరోజు విద్యాశాఖ పద్దుపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ వేదికగా మంత్రి సీతక్క, మాట్లాడుతూ... కేవలం ఎన్నికల కోసమే అల్పాహార స్కీమ్ ప్రారంభించారని విమర్శించారు. ఎన్నికల షెడ్యూల్ కు మూడు రోజుల ముందు అల్పాహారా స్కీంను ప్రారంభించి రాజకీయ లబ్ధి పొందినందుకు ప్రయత్నించారన్నారు. పిడికెడు పాఠశాలల్లో నే అల్పారా స్కీన్ లో ప్రారంభించి ఒక రూపాయి కూడా చెల్లించలేదన్నారు. మూడున్నర కోట్ల పెండింగ్ బిల్లులను మా ప్రభుత్వం వచ్చాక చెల్లించామన్నారు. ఆత్మ స్తుతి పరనింద టిఆర్ఎస్ నైజం అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో విద్యాశాఖ దుస్థితిని కేసీఆర్ మనవడే ప్రపంచానికి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ముక్కు మూసుకుని గౌలిదొడ్డి పాఠశాలను సందర్శించి ఇలాంటి పాఠశాలలను చూడలేదని ఆవేదన వ్యక్తం చేశాడని అన్నారు. పాఠశాలల సంఖ్యను పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న బి ఆర్ ఎస్ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు

## వ్యసనాలకు తెలంగాణలో తావులేదు తప్పు చేస్తే శిక్ష తప్పదుః సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 26

బెట్టింగ్ వ్యవహారాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించామన్నారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదన్నారు ముఖ్యమంత్రి. అభివృద్ధి కోసం కలిసి వస్తే అన్ని పార్టీల సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామన్నారు. ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్న సీఎం, పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు సీఎం రేవంత్. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందన్నారు. బాధితులపై సానుభూతితో ఉండి, నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు సీఎం. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదన్న సీఎం, అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందని సీఎం ప్రశ్నించారు. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావని, మళ్లీ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చేది 2028లోనే అని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో అంతర్గత పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోందన్నారు. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. మొన్న పద్మారావు ,తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు వెంటనే ఆదేశాలు ఇచ్చామని గుర్తు చేశారు. మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం.. మాకు చెడు ఆలోచనలు లేవని వెల్లడించారు. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు.. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదని ముఖ్యమంత్రి అన్నారు. అడ్డగోలుగా మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదన్న ముఖ్యమంత్రి, చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, 25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారన్నారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదన్నారు సీఎం రేవంత్. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? అని హరీష్ రావును సూటిగా అడిగారు సీఎం. రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా? అంటూ సూటిగా ప్రశ్నలు సంధించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? అని సీఎం ప్రశ్నించారు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిదన్నారు. మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోమని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి.. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి అంటూ విపక్షాలను సీఎం కోరారు. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదన్నారు. మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే అంటూ సీఎం ఎద్దేవా చేశారు. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా ఉప ఎన్నికలు రాలేదన్నారు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు ఏ ఉప ఎన్నికలు రావు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు. మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: "నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని" అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు. పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు.


## నవోదయ విద్యాలయంలో అర్హత సాధించిన శ్రీ ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థి శ్రీ ఆదిత్య



నివాస్ న్యూస్ ప్రతినిధి

నవోదయ విద్యాలయంలో అర్హత సాధించిన శ్రీ ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థి శ్రీ ఆదిత్య గాయత్రి స్కూల్ కి చెందిన విద్యార్థి రోహిత్ మంగళవారం విడుదలైన ఫలితాలలో ఆరో తరగతికి నవోదయ విద్యాలయం లో ప్రవేశానికి అర్హత సాధించాడు కరస్పాండెంట్ చిన్నం వెంకమరాజు మరియు ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## తక్షణం అధికారులు స్పందించాలి కాలుష్య నియంత్రణకై ఎంతైనా అవసరం



నివాస్ న్యూస్ లక్ష్మిదేవిపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం మొర్రేడు బ్రిడ్జి క్రింద ఎవరి ఇష్టానుసారంగా వారు చెత్త చెదారం....జంతువుల కళేబరాలు,వాటికి సంబంధించిన వెస్ట్ పదార్థాలు అన్నీ అక్కడే పడేయడం.....విపరీతంగా దుర్వాసనతో ప్రజలు ఆ దారిలో వెళ్ళలేని పరిస్థితి దోమలు,ఈగలు,అనేకమైన విష క్రిమీజీవులు చేరే పరిస్థితి దానికి ముందు పవిత్రమైన అయ్యప్ప దేవాలయం అటూ ఆంజనేయ స్వామి దేవాలయం, సాయి బాబా గుడి కూడా ఉంది.వచ్చే భక్తులకు కూడా చాలా ఇబ్బంది కరమైన పరిస్థితి కావున అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు

## బెట్టింగ్ యాప్స్ కేసులను సీఐడీకి బదిలీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26

హైదరాబాద్, సైబరాబాద్‌లో నమోదైన కేసులన్నీ విచారించనున్న సీఐడీ హైదరాబాద్‌లో 11 మంది బెట్టింగ్ యాప్స ప్రచారకర్తలపై కేసు నమోదు.. సైబరాబాద్‌లో బెట్టింగ్ యాప్స కు ప్రచారం చేసిన 25 మంది సెలబ్రిటీలపై కేసులు. అగ్ర హీరోల నుంచి యూట్యూబర్స్ వరకు కేసులు నమోదు చేసిన పోలీసులు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స కంపెనీలపై కేసులు నమోదు చేసిన పోలీసులు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 26

శ్రీకృష్ణదేవరాయలుఢిల్లీ పరిణామాలను చంద్రబాబుకు వివరించిన ఎంపీ లావు. గత వైసీపీ హయాంలో భారీ మద్యం స్కామ్ జరిగిందంటూ పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు. రూ.4 వేల కోట్లు విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు.. ఇప్పటికే అమిత్ షాతో చర్చించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలపై అసభ్యకరమైన పోస్టులతో చెలరేగిన ఇప్పాల రవీంద్రరెడ్డి.. మంత్రి నారా లోకేశ్‌ను కలవడం వివాదాస్పదమైంది.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 26

రాష్ట్రంలో ఐటీ, అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్‌ను కలిసిన సిస్కో బృందంలో ఆ కంపెనీ టెరిటరీ సేల్స్ మేనేజర్‌గా ఉన్న రవీంద్రరెడ్డి హాజరవడమే కాకుండా.. ఈ సమావేశ సమన్వయ బాధ్యతలను కూడా ఆయనే చూడడంపై వివాదం రేగింది. దీనిపై టీడీపీ కార్యకర్తలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల వేదికగా రవీంద్రరెడ్డి నిజస్వరూపాన్ని బయట పెడుతూ పోస్టులు పెట్టారు. కొందరు పార్టీ నేతలు ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సుల్లో ఉన్న మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. వెంటనే సిస్కో ప్రతినిధులతో మాట్లాడి, రవీంద్రరెడ్డి ఇకపై ఏపీకి సంబంధించిన ప్రాజెక్టుల్లో పాల్గొనకుండా చూడాలని తన పేషీ అధికారులను ఆదేశించారు. 50 వేల మందికి నైపుణ్య శిక్షణ సిస్కోతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రముఖ ఐటీ సంస్థ సిస్కోతో ఒప్పందం చేసుకుంది. మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూ జరిగింది. ఒప్పందంలో భాగంగా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరింపజేసేందుకు నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర అంశాల్లో ఆ సంస్థ కంటెంట్ అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు కోన శశిధర్, జి.గణేషకుమార్, కె.దినేషకుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేద్రిచ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హత్య కేసు.సూర్యాపేట డీఎస్పీ రవి పై వేటు



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చి 26

నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో మెంచు చక్రయ్య గౌడ్ మర్డర్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూర్యాపేట డీఎస్పి రవి, సీఐ పై బదిలీ వేటు, ఎస్పికి మెమో డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ మెంచు చక్రయ్య గౌడ్ కుటుంబం సభ్యుల మధ్య గొడవలు ఉన్నాయని హత్యకు ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు ఈ కేసు విషయంలో నిర్లక్ష్యం వహించిన సూర్యాపేట డీఎస్పీ రవి, తుంగతుర్తి సీఐ పై బదిలీ వేటు, ఎస్పికి మెమో.

## ఏప్రిల్ 1 నుంచి 'సదరమ్' స్లాట్లు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 26

దివ్యాంగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సామాజిక పింఛన్ల తనిఖీ కోసం కొంతకాలంగా నిలిపివేసిన సదరమ్ స్లాట్లను ఏప్రిల్ 1 నుంచి పున: ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆస్పత్రులు/ జి జి హెచ్ లలో ప్రతి మంగళవారం స్లాట్లు అందుబాటులో ఉంటాయని సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి తెలిపారు. పరీక్షల అనంతరం అర్హులకు సర్టిఫికెట్లు జారీ చేస్తామని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..

అశ్వారావుపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మండలంలోని వినాయక పురం చిలకలగండి ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి దైవం దర్శించారు.

# మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి..

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ.ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్ బి.చంద్రకాంత్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నేతలు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం




దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించడం జరిగింది, కార్యక్రమంలో నాయకులు / శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్థాయి శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి: డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ

### క్రీడా పాఠశాల ప్రవేశాల ఎంపికలు పారదర్శకంగా జరిగాయి
### క్రీడా ఎంపికలను జండా ఊపి ప్రారంభించిన ఐటిడిఎ డిడి





నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ మండలం గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులకు బుధవారం నాడు పలు అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు 110 మంది విద్యార్థులు బ్యాటరీ టెస్ట్ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,800 పరుగు పందెం, మెడిసిన్ బాల్,విద్యార్థి బరువు ఎత్తు, మరియు హై జంప్ అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ టి డబ్ల్యు మణెమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండి, జాతీయస్థాయిలో ఆదేవిధంగా తయారు కావాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని శారీరక దృఢత్వాన్ని పెంచుతుందని దీనివల్ల ఏకాగ్రత పెరిగి చదువులో రాణిస్తారని డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ అన్నారు. ప్రతి తల్లి తండ్రి తమ బిడ్డ భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధి కోసం విషయాలని ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు మాట్లాడుతూ.. నూతనంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేరే విద్యార్థులకు 9 అంశాలలో బ్యాటరీ ట్రస్ట్ ట్రాన్స్పరెంట్ గా నిర్వహించామని అన్నారు.రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడిన విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని స్పోర్ట్స్ ఆఫీసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ చంద్ర మోహన్,స్పెషల్ ఆఫీసర్ మధుకర్, స్పోర్ట్ ఆఫీసర్ గోపాల్ రావు, ఎఎస్ఓ లు వెంకట నారాయణ, రాంబాబు,నాగేశ్వర రావు, పీడీ లు బాలసుబ్రహ్మణ్యం,నగేష్,అన్నం వేంకటేశ్వర్లు, రామారావు, రాంబాబు, యం.వేంకటేశ్వర్లు, బి.రాంబాబు, మోతీలాల్, పి ఈటి లు అంజయ్య, మహేష్ బాబు,కె.వేంకటేశ్వర్లు, కృష్ణారావు, ఈ.అశోక్, జి.రవి, వీరభద్రం,బి.రవి, బయమ్మా, కోచెస్ నాగరాజు,మారెప్ప,ప్రసాద్, వాసు మరియు కిన్నెరసాని పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం, వార్డెన్ శంకర్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఘటన వల్ల అమాయకులు బలి:సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, లావుడియా ప్రసాద్ నాయక్

నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాచలంలో 6అంతస్తుల బిల్డింగు కుప్పకూలి కొందరు మరణించిన ఘటన చాలా బాధాకరం అని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని స్తానిక కొత్తగూడెం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ అన్నారు.ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఘటన కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గిరిజన ప్రాంతంలో బహుళ అంతస్తులు పిసా చట్టం 1/70 వ్యతిరేకంగా నిర్మాణం చేపట్టడం వల్ల అమాయక గిరిజనులకు అన్యాయం. భద్రాచలంలో జరిగిన దుర్ఘటన ఎన్నో జీవితాలు ఎందరో కుటుంబాలు శాశ్వతంగా నష్టపోయాయని నిర్మిస్తున్న భవనంలో చిక్కుకొని మరణించిన వ్యక్తుల యొక్క కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన మరొక చోట జరగకుండా ఉండాలంటే బహుళ అంతస్తులను వెంటనే



అంతస్తులు ఉన్న కులకొట్టాలని సేవాలాల్ బంజారా సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత రాంబాబు నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరీష్ నాయక్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు బానోత్ బాలాజీ నాయక్ ఇతరులు పాల్గొన్నారు

## 45 పీఎం శ్రీ పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం..


నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : కేంద్రప్రభుత్వం నిధులచే నూతన విద్యా విధానానికి అనుగుణంగా అభివృద్ధి చేసే పథకంలో భాగంగా నిర్వహించే పీఎం శ్రీ పాఠశాలలు 7వ ఫేజ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మరో 45 పాఠశాలలకు దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చింది. ఇప్పటికే ఈ పథకం లో జిల్లాలో ఒకటో ఫేజ్ లో 20,రెండో ఫేజ్ 4 మొత్తం 24 పాఠశాలలు ఈ నిధులు చే అభివృద్ధిపథంలో నిర్వహిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి మరో 45 బెంచ్ మార్క్ స్కూల్స్ నుండి కేంద్రం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పీఎం శ్రీ నియమావళి ప్రకారం దరఖాస్తు లు ఆన్లైన్ చేసారు. ఈ పథకానికి ఎంపికై తే నాలుగు విద్యా సంవత్సరాలకు కలుపుకుని ఒక్కో పాఠశాలకు ప్రాథమిక పాఠశాలలకు రూ.19 లక్షలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.1 కోటీ 20 లక్షలు, ఉన్నత పాఠశాలలకు రూ.2 కోట్లు నిధులు మంజూరు అవుతాయి. ఈ నిధులతో ఆయా పాఠశాలలకు భవన సముదాయాలు, క్రీడా మైదానాలు, సాంకేతిక విద్యా బోధనకు అనుగుణంగా పరికరాలు,14 అంశాల్లో తీర్చిదిద్దుతారు. ఈ దరఖాస్తులను ఆయా మండల విద్యాధికారులు ఈ నెల 26,27 తేదీల్లో ప్రత్యక్షంగా



పరిశీలించిన అనంతరం వాటిని జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిస్తారు. జిల్లా విద్యాశాఖ అధికారి ధ్రువీకరణ చేసిన తర్వాత రాష్ట్ర స్థాయిలో నూతన పిఎం శ్రీ పాఠశాలల ఎంపిక జరుగుతుంది. ఆళ్లపల్లి, చంద్రుగొండ, చర్ల, గుండాల, చుంచు పల్లి, కొరకు గూడెం, మణుగూరు, సుజాత నగర్ మండలాలకు ఒక్కొక్కటి, భూర్గంపాడు, ములకలపల్లి, టేకులపల్లి, ఇల్లందు మున్సిపాలిటీలలో రెండేసి, అన్నపు రెడ్డి పల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, జూలూరుపాడు, ఇల్లందు మండలాల్లో మూడేసి, పాల్వంచ మండలానికి నాలుగు, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు ఐదేసి చొప్పున మొత్తం 45 పాఠశాలలను బెంచ్ మార్క్ గుర్తించి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించారు.

# అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం సీఐ కరుణాకర్ బదిలీ



R.O.O. No.94/2025
C.No.104/C1/RO/2025

O/o the Deputy Inspector General of Police,
Ananthapuramu Range,
Ananthapuramu, dated 26.03.2025

**ORDER**

Sub:-Police – Ananthapuramu Range – Sri M.Karunakar, Inspector of Police, B.K.Samudram UPS, Ananthapuramu district, is transferred out and brought on to VRSP, Tirupati, with immediate effect on administrative grounds – Orders – Issued – Regarding.

\# \# \#

Sri M.Karunakar, Inspector of Police, B.K.Samudram UPS, Ananthapuramu district, is transferred out and brought on to VRSP, Tirupati, with immediate effect on administrative grounds.

The Superintendent of Police, Ananthapuramu district, is directed to relieve the above Inspector of Police with instructions to report at VRSP, Tirupati, immediately and inform his date of relieving to this office for record. He is further directed to make alternative arrangements to run B.K.Samudram UPS until further orders.

The Superintendent of Police, Tirupati, is directed to inform his date of reporting at VRSP, Tirupati, to this office for record.

Sd/- Dr.Shemushi, I.P.S.,
Deputy Inspector General of Police,
Ananthapuramu Range,
Ananthapuramu.

To
The Superintendents of Police, Ananthapuramu and Tirupati districts.
Copy to the Deputy Inspector General of Police, Kurnool Range, Kurnool, for information.
Copy submitted with compliments to the Director General of Police, A.P, Mangalagiri, for favour of information.
Copy to the PA to Deputy Inspector General of Police, Ananthapuramu Range, Ananthapuramu.
Copy to R.O.O book.

//t.c.f.b.o.//


V. [signature] 26/03/2025
Manager,
Range Office,
Ananthapuramu.

**అనంతపురం నివాస్ న్యూస్ మార్చ్ 26**

సీఐ కరుణాకర్ ను తిరుపతి వీఆర్ కు బదిలీ చేస్తూ ఆదేశాలు – బుక్కరాయసముద్రంలో టీడీపీ కార్యకర్తలపై అకారణంగా చేయిచేసుకున్న సీఐ – తక్షణమే కరుణాకర్ ను రిలీవ్ చేయాలంటూ అనంతపురం రేంజ్ డీఐజీ షిముషి ఆదేశాలు ఓ కేసు విషయమై చర్చించేందుకు వెళ్లిన టీడీపీ కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించిన సీఐ

# కొంప ముంచిన దురాశ


**డబ్బులు ఆశ చూపడంతో అఘోరీ కి ఆశ్రయ మిచ్చిన మంగళగిరికి చెందిన ఓ కుటుంబం. యువతిని లోబరుచుకుని జంప్ అయిన అఘోరీ. లబోదిబోమంటున్న యువతి కుటుంబ సభ్యులు**



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 26**

గత కొంతకాలంగా లేడీ అఘోరీ గా చలామణి అవుతున్న అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి...తన కూతుర్ని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి పోయాడు అని గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన తురిమెల్ల కోటయ్య నిన్న మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కూతురు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తుందని. నాలుగు నెలల క్రితం లేడీ అఘోరి మంగళగిరి నేషనల్ హైవే మీద ఒంటి మీద బట్టలు లేకుండా హల్చల్ చేస్తుంటే...పోలీస్ వారు ఎవరైనా మహిళలు ఉంటే కొంచెం లేడి అఘోరికి బట్టలు కప్పండి అని చెప్పిన తర్వాత తమ కూతురు ధైర్యంతో వెళ్లి బట్టలు కప్పిందని, అప్పటినుంచి నా కూతురు ఫోన్ నెంబర్ తీసుకొని మాట్లాడటం జరుగుతుందని. కొంతకాలం గడిచిన తర్వాత మా ఇంటికి కూడా వచ్చి నా కూతుర్ని మాయ మాటలతో మోసం చేసి ఆకుపసరు తో లేపనాలు పూసి, వశీకరణ చేసుకొని అఘోరీల ఆశ్రమానికి యువరాణి ని చేస్తారని చెప్పి తన కూతుర్ని పూర్తిగా తనవైపు తిప్పుకున్నాడని వాపొయ్యాడు.


# బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో దూకుడు పెంచిన పోలీసులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26**

పలు కంపెనీలపై కేసులు నమోదు చేస్తున్న మియాపూర్ పోలీసులు. సినీ యాక్టర్స్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ గుర్తింపు. జంగిల్ రమ్మి యాప్ కోసం రానా, ప్రకాష్‌రాజ్, ఏ23 యాప్ కోసం విజయ్‌దేవరకొండ, యోలో 247 యాప్ కోసం మంచు లక్ష్మి, ఫెయిర్ ప్లే లైవ్ కోసం హీరోయిన్ ప్రణీత, జీట్‌విన్ యాప్ కోసం నిధి అగర్వాల్, ఆంధ్ర 365 యాప్ కోసం శ్యామల. హర్షసాయి, విష్ణుప్రియ, రీతుచౌదరి, టేస్టీ తేజ, బయ్య సన్నీలు పలు యాప్స్‌కు ప్రచారం.


# టెన్త్ ఎగ్జామ్ సరిగా రాయలేదని విద్యార్థిని ఆత్మహత్య



**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 26**

నల్గొండ జిల్లా కట్టంగూర్ కు చెందిన విద్యార్థిని పూజిత భార్గవి (15) సోమవారం జరిగిన ఇంగ్లిష్ ఎగ్జామ్ సరిగా రాయలేదని మనస్తాపానికి గురైంది దీంతో నిన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది

# ప్రియురాలు అప్సర హత్య కేసులో పూజారి వెంకట సాయి సూర్య కృష్ణకు జీవిత ఖైదు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26**

సాక్ష్యాలను తారుమారు చేసినందుకు జీవిత ఖైదుతో పాటు 7 ఏళ్ల జైలు శిక్ష.. సరూర్ నగర్ లో అప్సర అనే యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకున్న వెంకట సాయి సూర్య కృష్ణ.. పెళ్లి చేసుకోమని అడగడంతో 2023లో అప్సరను కారులో తీసుకెళ్లి హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని పూడ్చిన పూజారి వెంకట సాయి సూర్య కృష్ణ..!!

# రూ.100 కోట్ల చిట్టీల సొమ్ముతో పరారైన పుల్లయ్య బెంగళూరులో అరెస్ట్

**చిట్టీల పేరిట రూ.100 కోట్లకు టోకరా వేసిన పుల్లయ్య**
**హైదరాబాదులో ఇల్లు ఖాళీ చేసి పరారీ**
**దాదాపు 2 వేల మంది నుంచి చిట్టీలు వసూలు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26**

సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు గత నెలలో హైదరాబాదులో పుల్లయ్య అనే వ్యక్తి రూ.100 కోట్ల మేర చిట్టీల సొమ్ము వసూలు చేసి పరారైన సంగతి సంచలనం సృష్టించింది. దాదాపు 2 వేల మంది నుంచి అతడు చిట్టీల పేరుతో నగదు వసూలు చేసి, తిరిగి చెల్లించకుండా పారిపోవడంతో బాధితులు లబోదిబోమన్నారు. అతడిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు. ఎట్టకేలకు చిట్టీల పుల్లయ్యను బెంగళూరులో అరెస్ట్ చేశారు. అతడితోపాటు రామాంజనేయులు అనే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ బెంగళూరు నుంచి హైదరాబాద్ తరలించారు. పుల్లయ్య స్వస్థలం అనంతపురం జిల్లా చందన లక్ష్మీపల్లి గ్రామం. హైదరాబాదులోని ఎస్సార్ నగర్ లో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలు నిర్వహిస్తుంటాడు. మొదట్లో చెల్లింపులు సక్రమంగా జరపడంతో ఖాతాదారులు మరింత పెరిగారు. ఇదే అదనుగా, అందినకాడికి వసూలు చేసుకుని ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడు. 18 ఏళ్ల క్రితం నగరానికి వచ్చిన అతడు మొదట్లో అడ్డ మీద కూలీగా పనిచేశాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకుని క్రమంగా చిట్టీల వ్యాపారంలో దిగాడు.

# సుప్రీంకోర్టు నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మ ఇంటికి త్రిసభ్య కమిటీ



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26**

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో బయట పడ్డ నోట్ల కట్టలు కేసులో సుప్రీంకోర్టు దర్యాప్తు ముమ్మరం చేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నియమించిన ముగ్గురు ప్రధాన న్యాయమూర్తుల కమిటీ మంగళవారం జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటికి వెళ్లింది. కమిటీ సభ్యులు జస్టిస్ శీల్ నాగు (పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ జి.ఎస్.సంధావాలియా (హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ అను శివరామన్ (కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి) మంగళవారం జస్టిస్ వర్మ ఇంటిని సందర్శించారు. అక్కడ 30–35 నిమిషాలపాటు ఉండి జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణాన్ని, అక్కడ అగ్నిప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌ను నిశితంగా పరిశీలించారు. మధ్యాహ్నం సమయానికి అక్కడనుండి వెళ్లిపోయారు. ఆ సమయంలో జస్టిస్ వర్మ ఇంట్లో ఉన్నారా లేరా అనే విషయం ఇంకా తెలియరాలేదు. మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న సుప్రీం సిఫారసును వ్యతిరేకిస్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయవాదులు నిరవధిక సమ్మెకు దిగారు. అవినీతికి పాల్పడ్డవారిపై, పారదర్శకత లేని వ్యవస్థపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "(జస్టిస్ వర్మ) బదిలీ ఉత్తర్వును పునఃపరిశీలించి, ఉపసంహరించుకోవాలన్నదే మా ప్రధాన డిమాండ్" అని ఆయన పేర్కొన్నారు.

# జీవీఎంసీ 40వ వార్డు ఏకేసి కాలనీ గ్రామ దేవత



**గాజువాక,నివాస్ న్యూస్ మార్చి 26**

మన ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరినీ కంటికి రెప్పలా సుభిక్షంగా కాపాడుతూ సర్వావస్థల్లోను చల్లగా కాచేది మన గ్రామ దేవతలేనని,అట్టి మహిమాన్వితమైన దేవతలను మనం నిష్కల్మషమైన మనస్సుతో సదా ధ్యానించి పూజించాలని మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)40వ వార్డు కార్పొరేటర్,ప్రముఖ తెలుగు సినీ నిర్మాత,నటులు,ప్రముఖ సంఘసంస్కర్త,వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గుండపు నాగేశ్వరరావు అన్నారు,పశ్చిమ నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రాంతంలోనున్న జీవీఎంసీ 40వ వార్డు పరిధిలో ఉన్న ఏకేసీ కాలనీలో కొలువైవున్న కాలనీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ నూకాంబిక అమ్మవారి పండగ మహోత్సవాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త,స్థానిక వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు నేతృత్వంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది,అలాగే రేపు గురువారం ఉదయం ఐదు గంటల నుంచి శ్రీ అమ్మవారికి పంచామృతా లతోనూ,క్షీరంతోనూ,పసుపు కుంకుమలతో అభిషేకలను, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు,ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా ఆలయ ధర్మకర్త డాక్టర్.గుండపు నాగేశ్వరరావు హాజరై శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రేపు సాయంత్రం ఐదు గంటల నుంచి శ్రీ అమ్మవారి ఘుట్టాలు విద్యుత్ దీపాలంకరణతో మేళతాళాలు సాముగరిడీలు మంగళ వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా ఊరేగింపును నిర్వహించడం జరుగుతుందని,అలాగే ఎల్లుండు(శుక్రవారం)సాయంత్రం ఐదు గంటల నుంచి శ్రీ అమ్మవారి ఘట్టాలు మేళతాళాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించబడునని,29వ తేదీ శనివారంనాడు కొత్త అమావాస్య శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఉదయం ఐదు గంటల నుంచి శ్రీ అమ్మవారికి పంచామృతాలు పాలభిషేకాలతో అభిషేకం నిర్వహించబడునని, అనంతరం ప్రత్యేక పూజలను అత్యంత శోభాయమానంగా నిర్వహించబడునని,అలాగే సాయంత్రం ఐదు గంటల నుంచి అమ్మవారి అనుపు మహోత్సవాలను కడు రమ్యంగా మేళతాళాలు,నేల డాన్సులు,మందుగుండు సామగ్రి,భారీ విద్యుత్ దీపాలంకరణతో గ్రామ పుర వీధుల్లో ఊరేగించడం జరుగుతుందని,కావున ఈ యొక్క కార్యక్రమాలను ప్రతీ ఒక్కరు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించి,శ్రీ అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త,స్థానిక వార్డు కార్పొరేటర్ డాక్టర్.గుండపు నాగేశ్వరరావు భక్తులు,స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు.


# భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో సమానమేనన్న సుప్రీంకోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 26**

తాజ్ ట్రాపెజియం జోన్ లో 454 చెట్లను కొట్టేయించిన వ్యాపారిపై సీరియస్ ఆ చెట్లను తిరిగి పెంచడానికి కనీసం వందేళ్లు పడుతుందని వ్యాఖ్య ఒక్కో చెట్టుకు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశం పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం మనిషిని చంపేయడానికి ఏమాత్రం తీసిపోని నేరమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తాజ్ ట్రాపెజియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మథురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని పేర్కొంది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకు సంబంధించి ఒక్కో చెట్టుకు రూ. లక్ష చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు తాజ్ ట్రాపెజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడిని ఆదేశించింది. ఈ సందర్భంగా 2019లో ఇచ్చిన ఆదేశాలను కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రాపెజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తన తీర్పులో ఉదహరించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని బెంచ్ ఈ తీర్పు వెలువరించింది.

# జపాన్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

మార్చి 26 అమరావతిలో జపాన్ ప్రతినిధి బృందంతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈరోజు అమరావతిలో జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాం. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్లో జపాన్ పెట్టుబడులను విస్తరించడంపై చర్చలు జరిగాయి. నౌకానిర్మాణం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ఆటోమొబైల్స్, విద్య వంటి వివిధ రంగాలలో సహకారాన్ని అన్వేషించడంపై మా చర్చలు కొనసాగాయి" అని ట్వీట్ చేశారు.

## పోక్సో చట్టంపై అవగాహన సదస్సు




కొల్లిపర నివాస్ న్యూస్ ప్రతినిధి మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో మండల పరిషత్ కార్యాలయంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెనాలి జూనియర్ సబ్ జడ్జి శ్రీ ఎస్ కె షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం అని, బాల బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి లైంగిక నేరాలు నుండి పిల్లల రక్షణ కల్పిస్తుందని, తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు మరియు మహిళా పోలీసుల అందరూ బాల బాలికలకు మంచి చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎస్ఐ పి కోటేశ్వరరావు మరియు న్యాయవాదులు బేతాళ ప్రభాకర్ అనిల్ పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామ విద్యార్థి చైతన్య పబ్లిక్ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి ఆవుల శివ ధనుష్ రెడ్డి.



క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 26. ఈ యేడాది జనవరి 18 న 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి ఆవుల శివ ధనుష్ రెడ్డి తల్లిదండ్రులనుఅభినందించారు.. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థికి నవోదయ కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రాచలం గ్రామపంచాయతీ ఈఓ పై చర్యలు తీసుకోవాలి సిపిఐ ఎంఎల్ ప్రజా పంత మాస్ లైన్ పార్టీ డిమాండ్....

నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రాచలం మార్చి 26, ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇష్టారంగా బిల్డింగులు కడుతున్న వాటి పై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో నిర్లక్ష్య వైఖరివల్లనే ఈ బిల్డింగుమరణాలు జరిగాయని కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలుతీసుకోవాలనిసంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టాలనిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంట పార్టీ డిమాండ్ చేసింది భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం అని గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారుఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో ఈరోజు బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని




కోరుకుంటు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సహాయక చర్యల్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేజర్ల.



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన సందర్బంగా వేదయపాలెం లోని వారి క్యాంపు కార్యాలయం నందు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి. వీరితో పాటు ఐటీడీపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రసూల్,కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి విజయ్, ఇందుపూరు మురళి కృష్ణ రెడ్డి,గొర్రెపాటి నరసింహ,పంతగిరి వెంకటేష్ తదితరులు కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు

## సమగ్ర విచారణ జరిపించాలి ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రాచలం పట్టణం లో భవనం కూలిపోయిన దాని గురించి సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ తో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఫోన్లో మాట్లాడి తక్షణమే కూలిపోయిన భవనంలో ఇరుక్కుపోయిన కార్మికులను రక్షించాలని కలెక్టర్ ను ఆదేశించారు పోలీస్ రెస్క్యూటివ్ ఫైర్ అధికారులు అందరూ అక్కడే ఉండి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశించారు

## ఒంగోలు నగర సమస్యలు పరిష్కరించాలి




ఒంగోలు :నివాస్ న్యూస్ ప్రతినిధి ఒంగోలు నగరంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని. వాటికి అవసరం అయిన నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మార్చి 8నుంచి 17 వరకు సిపిఎమ్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో గుర్తించిన సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా ఉన్నాయని ఆరోపించారు. దశాబ్దాలుగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో నాయకులు జి రమేష్, రమాదేవి, కల్పన, ఎస్ డి హుస్సేన్, టి మహేష్,కె శ్రీనివాసరావు,దామా శ్రీనివాస రావు, టి భక్తసింగ్ రాజు, కె విశ్వ సేన్, ఎస్ ఇంద్రజ్యోతి, బాలచంద్రం, మాలకొండయ్య నగరంలోని పలు కాలనీలకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల నర్సుకు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స



గిద్దలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో విధుల్లో ఉన్న మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్ అనారోగ్యానికి గురికాగా తమ వైద్యశాలలో సరయిన వసతులు లేనికారణంగా ప్రయివేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోవాల్సిన దురవస్థ ఏర్పడింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మి రోజువారి తన విధుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆసుపత్రికి విధుల్లోకి వచ్చారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆమె లోబీపీకి గురై స్పృహతప్పి పడిపోయారు. గమనించిన తోటి సిబ్బంది, డాక్టర్లు ఆమెకు వైద్యం చేసేందుకు ప్రయత్నించారు. కానీ ఆస్పత్రిలో తగిన పరికరాలు, సిటీ స్కాన్ అందుబాటులో లేవు. దాంతో చేసేదేమీ లేక 108 వాహనం ద్వారా వెంటనే విజయలక్ష్మిని పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ ఆమెకు వైద్య చికిత్సలు అందడంతో కోలుకున్నారు. అక్కడ వైద్యం జరిగిన కొన్ని గంటల తర్వాత ఆమె ఆరోగ్యం కుదుటపడటంతో పెను ప్రమాదం తప్పిందని తోటిసిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నర్సుకే అక్కడ వైద్యం అందక ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించి అక్కడ వైద్యం పొందాల్సి రావడం పట్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పేరుకు వంద పడకల వైద్యశాల కాగా సరైన సౌకర్యాలు, వైద్యపరీక్ష మిషన్లు లేవు. వైద్య సిబ్బందికే సరైన చికిత్స అందకపోతే ఇక తమలాంటి వారి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్

నరసాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం స్థానిక జనసేన కార్యాలయంలో నాయకర్ ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్రెయిన్స్, నీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ప్రస్తుతం దాళ్వా సీజన్ నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## వైభవంగా పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 26: సఖినేటిపల్లి మండలం కేశవదాసు పాలెం గ్రామం



మెండుపాలెం నందు వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవవాలు అత్యంత వైభవముగా నిర్వహించుట జరుగుచున్నది. బుధవారం సందర్భముగా సుమారు 15,000 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించి, మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తూ ,క్యూలైన్స్ , మంచినీటి సదుపాయం మరియు చలువ పందిర్లు ఏర్పాటు చేసియున్నారు. పోలీసు శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ భక్తులకు త్వరిగతిన దర్శనం జరుగువిధముగా విశేష సేవలందించారు. ఈ సందర్భముగా భక్తుల సౌకర్యార్థము కేశవదాసుపాలెం యెనుమల బంగారురాజు ఉచితముగా వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా నిర్వహించుటలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం , అంతర్వేది సిబ్బంది , డిప్యూటేషన్ సిబ్బంది మరియు సేవకులు పాల్గొనియున్నారు.

## ఎస్ఎంసీ సభ్యురాలు మంగమ్మకు ఆర్థిక చేయూత

శింగరాయకొండ :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలం బింగినపల్లి గ్రామ ఎస్టి కాలనీ ఎంపీపీ స్కూల్ ఎస్ఎంసీ సభ్యురాలు కత్తి మంగమ్మ కు మధుమేహ వ్యాధి, నరాల బలహీనతతో కాలి వేలు కూడా తొలగించి, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమెకు వైద్య సహాయ నిమిత్తము పాఠశాల ఉపాధ్యాయులు కేశవరపు జాలిరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసరావులు పాఠశాల తరుపున బుధవారం రూ 10,000/- (పది వేలు)లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎస్ఎంసి సభ్యురాలు అయిన మంగమ్మ కుమార్తె మా పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నది అని, ఆర్థిక స్తోమత తక్కువగా ఉండి, చిన్న వయసులోనే ఈ విధంగా అనారోగ్యానికి గురి కావడం చాలా బాధగా ఉందని దేవుని దీవెనలతో



త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని జాలి రెడ్డి, బీసాబత్తిన చెప్పారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్మన్ పొట్లూరి మాలాశ్రీ, సభ్యులు యాకసిరి వాణి, చేవూరి అల్లూరమ్మ, కత్తి పద్మావతి, యాకసిరి భవాని, పాదర్తి విజయలక్ష్మి, పాఠశాల ఆయా చేవూరి జ్యోతి, కుక్ ఏజెన్సీ పొట్లూరి వెంకమ్మ, చౌటూరి వెంకట లక్ష్మమ్మ, స్థానిక నాయకులు పొట్లూరి రమణయ్య, వార్డ్ మెంబర్ చేవూరు శ్రీను మరియు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'అంగన్‌వాడీ'లో నాణ్యమైన విద్యను అందించాలి

శింగరాయకొండ:నివాస్ న్యూస్ ప్రతినిధి అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యను అందించాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండో రోజు శిక్షణలో భాగంగా సూపర్‌వైజర్లు సూచించారు. మంగళవారం నాడు శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణ తరగతుల్లో నాణ్యమైన విద్య మొదటి నుంచి పిల్లలకు నేర్పిస్తే ఆ విద్యలో ఎంతో ఉపయోగాలు ఉంటాయని సూచించారు. మూడు రోజులపాటు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్‌కె సైదాబీ, జ్యోతి, ఎన్‌కె రిజ్వానా తదితరులు పాల్గొన్నారు. కొండపి: పోషణ్‌బీ పడాయిబీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లల ఆరోగ్య స్థితిపై అవగాహన కార్యక్రమం సిడిపివో మాధవీలత ఆధ్వర్యంలో కొండపి జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణను సూపర్‌వైజర్



విక్టోరియారాణి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. పొన్నలూరు: మండలంలోని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ్‌బి- పడాయిబిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సున్నా నుంచి మూడు సంవత్సరాల పిల్లలలో వారి యొక్క అభివృద్ధి మైలురాయిని గమనించడానికి నవచేతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవచేతన కార్యక్రమం అనేది పిల్లల అభివద్ధి మైలురాళ్లును గమనించి ప్రతినెల నిర్వహించే కార్యక్రమాలలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లల గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్ప కూలిన బిల్డింగ్ ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య...

నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రాచలం ఘటనపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారుభద్రాచలంలో కుప్పకూలిన నిర్మాణం బిల్డింగ్ దగ్గర చేపడుతున్న సహాయ చర్యలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు భద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి పలువురు మృతి పట్ల పొదెం వీరయ్య తీవ్ర దిగ్భంతిని వ్యక్తం చేశారుజరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు శిధిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే కాపాడేందుకు తక్షణ చర్యలుతీసుకోవాలనిమెరుగైన వైద్య సహాయం అందించాలని వారు అధికారులను ఆదేశించారు దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని



అధికారులనుఆదేశించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు

## యూటీఎఫ్ మాజీ మండల అధ్యక్షులు "యుపి" మృతి

ఆలమూరు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ నేత వుండమట్ల పట్టాభిరామయ్య మండలంలోని నర్సిపూడిలో తన సొంత నివాసంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 20 (గురువారం సాయంత్రం) మృతి చెందారు. ఈ మేరకు బుధవారం యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖకు సమాచారం తెలియడంతో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. దీనిపై యుటిఎఫ్ నేతలు వైవివి రమణ, అద్దరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఈయనను అందరూ "యుపి" అని గౌరవంగా పిలిచే వారమన్నారు. అలాగే మరొక నేత ఎంపీ ఉండేవారని, ఆయన పేరు ముసినూరి పట్టాభి అన్నారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించిన ఎంపీ మహేష్ కుమార్



ఏలూరు మార్చి 26: నివాస్ న్యూస్ ప్రతినిధి ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సమర్పించారు. భద్రాచలం – కోవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్ (సత్తుపల్లి మార్గంగా) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గుడివాడ జంక్షన్ – నూజివీడు – మధిర కొత్త రైల్వే లైన్ (నూజివీడు పట్టణం, విస్సన్నపేట మార్గంగా) నిర్మాణంచేయాలని కోరారు నూజివీడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల విడుదల ముఖ్యంగా ప్రయాణీకుల నిరీక్షణ గదులు, మండపాలు, మరుగుదొడ్లు, ఎత్తు లిఫ్టులు, కూర్చునే బెంచీలు మరియు 24 గంటల టికెటింగ్ కౌంటర్ ఏర్పాటుచేయాలన్నారు. ఏలూరుకు పట్టణంలో ప్రస్తుతం ఉన్న గేట్లు కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నందున ఎన్. హెచ్–16 పై రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణంచేపట్టాలన్నారులి ప్రధాన రైల్వే స్టేషన్లలో కోవిడ్ సమయంలో ఉన్న రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించడం, ముఖ్యంగా పల్లేవాడ హాల్ట్, నూజివీడు స్టేషన్‌లకు మరింత ఎక్కువ స్టాప్‌లను కేటాయించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అమృత్ భారత్ స్టేషన్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపిక చేసి, వీటి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. అలాగే రైల్వే వ్యవస్థ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఏలూరు వ్యవసాయ కేంద్రంగా ఉన్నందున రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో త్వరగా మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

నేషనల్ రైల్ ప్లాన్' కింద 2030 నాటికి భారత రైల్వేలను 'భవిష్యత్ సిద్ధంగా' ఉంచే లక్ష్యంతో చేపట్టిన సంస్కరణలు దేశానికి మెరుగైన కనెక్టివిటీని అందించడంతో పాటు ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు అత్యంత కీలకమైన పరిణామం అని, రాష్ట్రంలోని పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు మరింత ఉపకరిస్తుందని, ముఖ్యంగా వాల్తేరు డివిజన్‌ను కొత్త జోన్‌లో భాగంగా కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడంలో సహాయపడుతుందని, గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురుచూసిన ఈ డిమాండ్ నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసినందుకు ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మరొక ముఖ్యమైన ప్రాజెక్ట్ అమరావతి రైల్వే లైన్ మంజూరు చేయడం వల్ల రాష్ట్ర రాజధాని అమరావతిని దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాలు, సముద్ర తీర ప్రాంతాలతో అనుసంధానిస్తుందని, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రైల్వే వ్యవస్థ వెన్నెముకవంటిదని, దేశ వ్యాప్తంగా సరుకులు ప్రయాణికులను సమర్థవంతంగా తరలించే కీలక వ్యవస్థగా ఉన్న రైల్వే ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు విస్తృత చర్యలు చేపట్టడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో భారతీయ రైల్వేలకు రూ. 2,55,445 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రైల్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిబద్ధతకు అద్దం పడుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో ఉపాదిఅవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే రోషన్




ఏలూరు జిల్లా మార్చి26: నివాస్ న్యూస్ ప్రతినిధి 'ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫైనాన్షియల్ డిస్ప్లేన్ లేకపోవడం వల్ల యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని రూపొందించడం జరిగిందని, చింతలపూడి నియోజకవర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమ కోఆర్డినేటర్లు అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుగుమందు తాగి యువకుడి ఆత్మహత్య



ఏలూరు జిల్లా మార్చి 26 .నివాస్ న్యూస్ ప్రతినిధి టీ నర్సాపురం పంచాయితీ ముత్యాలంపేట గ్రామానికి చెందిన గుర్రం చెన్నారావు వయసు 33 మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బంధువుల వివరాల ప్రకారం గత కొంతకాలంగా చెన్నారావు మానసికంగా ఇబ్బంది పడుతున్నట్లుగా తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నట్లుగా సమాచారం .దీంతోఈరోజు ఉదయం పురుగుమందు తాగగా చింతలపూడి హాస్పిటల్ కు తీసుకెళ్లామని, ఏలూరు తీసుకెళ్లవలసిందిగా డాక్టర్ తెలపగా, అక్కడికి తీసుకెళ్లామని తెలిపారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వద్ద చెన్నారావు చనిపోయాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయ బాబు తెలిపారు.

# రాజమహేంద్రవరం ప్రజలకు ముఖ్య గమనిక



రాజమహేంద్రవరం జిల్లా: 26:నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 25, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 29న ఉదయం10:30 గంటలకు జప్తు చేయబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి సురేష్ మంగళవారం ప్రకటించారు ఆసక్తి గలవారు పారశాలలో వాహనాలను తనిఖీ చేసుకొని రూ.2000 ధర చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు వేలంపాటలో చెల్లించిన డిపాజిట్ సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లిస్తామని తెలిపారు

# ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి

## లైంగికంగా వేధించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం







రాజమహేంద్రవరం జిల్లా: 26: నివాస్ న్యూస్ ప్రతినిధి ఇలాంటి ఘటనల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వంలోమహిళలకు రక్షణ కరువైంది న్యాయం జరిగే వరకు బాధిత యువతికి అండగా ఉంటాం మాజీ ఎంపీ భరత్ ఒక ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్న్షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెంకి చెందిన ఒక విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతూ, చివరి సంవత్సరం కావడంతో స్థానిక ప్రయివేటు హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తోంది ఇదే హాస్పిటల్లో పిఆర్ఓగా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్టు, హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతోరెండుసార్లు ఆమెను డా దీపక్ కొట్టినట్లు, దాంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం రాత్రి నియో వెక్ 10 అనే ఇంజక్షన్ను ఎక్కించుకొని ఆసుపత్రిలోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సదరు విద్యార్థిని సూసైడ్ లెటర్ రాసింది. ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే జంక్షన్ దగ్గర ధర్నా నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ భరత్ ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తూ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. ఈసందర్భంగా భరత్ మీడియాతో మాట్లాడుతూ 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం, బాధాకరం అని అన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరిగే అకృత్యాలకు అంతులేకుండా పోతోందని భరత్ అన్నారు. మూడు రోజులక్రితం యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే , ఈ ఘటన వెలుగులోకి రాలేదంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు రెండు గంటలకు పైగా ధర్నా చేస్తున్నపుడు కూడా ప్రభుత్వ స్పందన ఏమాత్రం కనిపించకపోవడం వింతగా ఉందని ఆయన వాపోయారు. జగనన్న ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్ ఉన్నపుడు మహిళలకు ఎంతో రక్షణ ఉండేదని, తప్పు చేయడానికి భయపడేవారని భరత్ అన్నారు. మరోపక్క నిందితుడిపై హాస్పిటల్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మాజీ ఎంపీ భరత్ పేర్కొన్నారు. లైంగికంగా వేధించిన విషయాన్ని కూడా ఇందులో బాధితురాలు ప్రస్తావించడాన్ని భరత్ గుర్తుచేస్తూ, వేధింపులకు పాల్పడిన డాక్టర్ ని అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి పూర్తిగా అండగా ఉంటామని, ఆమె తల్లిదండ్రులకు , విద్యార్థులకు చెబుతున్నామన్నారు.


ఎలాంటి రాజకీయ వత్తిడికి అవకాశం లేకుండా యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ కూడా ఇప్పించే కార్యక్రమాన్ని కూడా చేస్తామని అన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి



రాజమహేంద్రవరం జిల్లా: 26: నివాస్ న్యూస్ ప్రతినిధి పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి వాస్తవాలేమిటో నిగ్గుతేల్చాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. పాస్టర్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర దర్యాప్తులో తేల్చాలని ఆయన కోరారు. ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి పోస్ట్ మార్టం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు తీసుకు రావడంతో పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం భరత్ అక్కడకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని ఇక్కడవాళ్ళు చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక మంచి పాస్టర్ అని అందరూ చెబుతున్నారని అందుకే ఇంతమంది క్రైస్తవ లోకం ఇక్కడకు వచ్చి జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారని భరత్ పేర్కొన్నారు. అయితే ఏదీ పూర్తిగా తెలీకుండా ఒక నిర్ధారణకు రాలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు చేసి ప్రమాదమా, అనుమానాస్పద మరణమా అనేది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వాస్తవాలు, పూర్వాపరాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేసారు. నల్లజర్ల మండలంలోని ఒక గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రెండురోజుల క్రితం చెప్పుల దండ వేయడం శోచనీయమని భరత్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత క్రైస్తవ లోకంపైనా, దళితులపైనా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే దీనివెనుక ఎవరున్నారు, ఎవరు చేయిస్తున్నారు అనేది ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి ఘటనలపై బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భరత్ డిమాండ్ చేసారు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా ఇలాంటి ఘటనలపై స్పందించి, తక్షణం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరూ కూడా విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని, అన్ని మతాలకు గౌరవం ఇవ్వాలని, మతసామరస్యంతో ఉండాలని భరత్ స్పష్టంచేసారు

# పోలవరం నియోజకవర్గం శాసన సభ్యులపై తప్పుడు ప్రచారం ఖండిస్తున్న కూటమి నాయకులు



ఏలూరు జిల్లా: 26: నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి26 పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులపై గత 5 రోజుల క్రితం తాటకులగూడెం గ్రామంలో జరిగిన గంధం బోస్ అనే వ్యక్తి హత్య కి కూటమి నేతలపై వైసిపి శ్రేణులు చేసిన ఆరోపణలు ఖండించిన నేతలు. పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శాసన చట్టసభలలో పోలవరం నియోజకవర్గం సమస్యలపై గొంతేత్తుతూ తనదైన శైలిలో నియోజకవర్గాన్ని సంక్షేమం అభివృద్ధి మార్గాలలో తీసుకువెళ్తూ జన ఆదరణ పొందుతూ ఉన్నటువంటి డైనమిక్ లీడర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మీద వైఎస్ఆర్సిపి నాయకులు వారి సాక్షి మీడియా చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను ఖండిస్తూ నేడు కూటమినేతలు సమావేశం అయ్యి ఖండించడం జరిగింది. కూటమి నేతలపై చేసిన ఆరోపణలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల జనసేన పార్టీ ప్రెసిడెంట్లు టి.నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడప నాగరాజు టిడిపి మండల ప్రెసిడెంట్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో పఠనాసక్తి పెంచడానికి కథలు దోహదం చేస్తాయి



ఆలమూరు :26: నివాస్ న్యూస్ ప్రతినిధి చిన్నారుల్లో నైతిక విలువలు, పఠనాసక్తి పెంపొందించడానికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వ్యాఖ్యానించారు. బాల మందిరం, గోదావరి బాలోత్సవం నేతృత్వంలో జరిగిన బాలల కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన 80 ఉత్తమ కథలతో కూడిన గోదావరి బాలల కథలు పుస్తకాన్ని మంగళవారం మండలంలోని చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్డీవో పి.శ్రీకర్, ఎంపీడీవో ఐ.రాజు, తహసీల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ, ఎస్సై ఏం.అశోక్ తదితరుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. చిన్నారుల కోసం చిన్నారులే రాసిన కథలు పుస్తకంగా రావడం అభినందనీ యమన్నారు. చిన్నారుల్లో రచనాసక్తిని ప్రోత్సహించడానికి బాల మందిరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారంతా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ పి.పద్మ, మండపేట ఫైర్ ఇన్స్పెక్టర్ ఏ.హనుమంతరావు, నేతలు వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలు మెడపై 117 జీఓ కత్తి

విజయనగరం :నివాస్ న్యూస్ ప్రతినిధి 117 జీఓ రద్దు చేస్తామని పేరుతో ప్రాథమిక పాఠశాలలను కుదించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా,గత వైసిపి ప్రభుత్వం నిర్ణయానికి,కూటమి ప్రభుత్వం నిర్ణయానికి తేడా లేకుండా అదే విధానం కొనసాగిస్తూ ప్రాథమిక పాఠశాలలను కుదించే ప్రయత్నం జరుగుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో అనుసరించిన విద్యా విధానానికి బదులుగా ప్రజలకు మేలు చేసే విధానం అమలు చేస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం ఆచరణలో తేడా లేకుండా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ రంగంలో ఉన్న ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ వ్యవహారం ఉంది. జీవో 117ను రద్దు చేస్తామని చెప్పి అంతకంటే దారుణమైన రీతిలో ప్రాథమిక విద్యను చిన్నాభిన్నం చేసే చర్యలను చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జీవో 117లో భాగంగా 1 నుంచి 5వ తరగతి వరకు ఉండే ప్రాథమిక పాఠశాల నుంచి 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం జరిగింది. అంటే 3 నుంచి పదోతరగతి వరకు ఉన్నత పాఠశాలలోనే చదువుకునేలా వైసిపి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజా విధానం వల్ల విజయనగరం జిల్లా లో సుమారు 235 కి పైగా( ఇంకా కసరత్తు జరుగుతుంది) యుపి పాఠశాలల ఎత్తివేసేందుకు అవకాశం ఉన్నట్లు అనిపిస్తుంది . ఈ విధానాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించినా, ఎలాగైన అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుంది. తాజా విధానం వల్ల విజయనగరం జిల్లాలోని సుమారు 235 కి పైగా యుపి పాఠశాలల ఎత్తివేసేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీని వల్ల ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం,.ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, మోడల్ ప్రాథమిక పాఠశాల లకు సర్దుబాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లాలో 1 నుంచి 5 వరకు నడిచే ప్రాథమిక పాఠశాలలు 1718 ఉన్నాయి. వీటిని విచ్చిన్నం చేయడం ద్వారా సుమారు 235 పైగా ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. సుమారు 1482 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. ప్రాథమిక విద్యను ముక్కలు చేయడం ద్వారా పేదలకు విద్యను దూరం చేయడమేనని ఉపాధ్యాయ సంఘాలు భావిస్తున్నాయి. ప్రస్తుత విధానం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాల పట్ల ఉపాద్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎత్తివేతకు దారి తీసింది. జిఒ 117 గురించి టిడిపి కూటమి పార్టీలు విస్తఅతంగా ప్రచారం చేసుకుని లబ్దిపొందాయి. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. జీవో 117ను రద్దు చేసి ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను వెనక్కి తీసుకొస్తామని చెప్పింది. అంతవరకు బాగానే ఉంది. టిడిపి ప్రభుత్వం రూపకల్పన చేసిన విధానం కూడా చాలా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల మూసివేతకు కారణమవుతోంది. తాజాగా టిడిపి కూటమి అమలు చేయబోయే విధానం వల్ల భవిష్యత్తులో ప్రాథమిక విద్యారంగం తీవ్ర ప్రమాదంలో పడుతుంది. ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను వేరుచేసి కొత్తగా ఏర్పాటు చేయబోయే మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పంచాయతీకొక మోడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న 3,4,5 తరగతులను విలీనం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అంటే గ్రామాల్లో వున్న ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. 1,2 తరగతులతో ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పంచాయతీ కొక మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి అక్కడ తరగతికొక ఉపాధ్యాయుడ్ని నియమిస్తామని ప్రభుత్వం చెప్పుతోంది. ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చడం వెనుక వాటిని నిర్వీర్యం చేసే కుట్ర దాగి వున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా గ్రామాల్లో



ప్రాథమిక విద్య అందించే బడి కనిపించని పరిస్థితి కనిపిస్తోంది. అంతేకాకుండా మోడల్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే 3,4,5 తరగతుల విద్యార్థులు కనీసం 3 నుంచి 5 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ కారణాల రీత్యా పిల్లలను తల్లిదండ్రులు మోడల్ ప్రాథమిక పాఠశాలకు పంపించే అవకాశంలేదు. ప్రయాణ భత్యం ఇస్తామని చెపుతున్నా అది ఆచరణలో ఎంతవరకు అమలవుతుందనేది ప్రశ్నార్ధకంగా వుంది. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేయడంలో వైసిపి, టిడిపి విధానం దొందూ దొందే అన్న చందంగా తయారైంది.

ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించినా ప్రభుత్వం

..మరో వైపు మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు వలన పంచాయితీ లో ఉన్న ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపధ్యంలో ప్రజలను ఒప్పించి బాధ్యతను ఎమ్మెల్యేలకు అప్పగించారు. ఎమ్మెల్యేలు ద్వారా లేఖలు తీసుకొని మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేపట్టింది.దీంతో పూర్తి స్థాయిలో జిల్లాలో ఎన్ని మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి అనేది ఇంకా తేలాల్సి ఉంది.ఇదే పనిలో విద్యా శాఖ నిమగమై ఉన్నారు. మరో వైపు ఎమ్మెల్యేలు కూడా ప్రజలను ఒప్పించేందుకు ముందుకు వెళ్లడం లేదు.ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ కు సిఫార్సు చేయడం లేదు.అయిన ప్రభుత్వం ఎమ్మెల్యేలు మీద ఒత్తిడి తెచ్చి బలవంతంగా అమలు చేయడం కోసం చూస్తుంది. కొద్ది రోజులలో పూర్తి స్థాయిలో మోడల్ ప్రాథమిక పాఠశాలలు సంఖ్య,విలీనం అయిన పాఠశాలలు సంఖ్య తేలనుంది.

అప్రమత్తం కాకుంటే తీవ్ర నష్టం.

ఏమైనప్పటికీ ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను బలోపేతం చేయకుండా పాఠశాల విద్య విద్య అభివఅద్ధి చేయలేరు. ఏ ప్రభుత్వం వచ్చినా పాఠశాలల సంఖ్య ఎలా తగ్గించాలి? ఉపాధ్యాయుల సంఖ్య ఎలా తగ్గించాలి ? అనే ఆలోచిస్తున్నారు తప్ప పాఠశాలలో అభివఅద్ధికి తీసుకునే చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. హై స్కూల్స్ నుంచి వేరు చేస్తున్న మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు నేరుగా వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చేరుతారా? లేదా అందుబాటులో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ లో చేరుతారా అనేది కూడా పాఠశాల భవిష్యత్తు కీలకంగా మారనుంది . పుండు మీద కారం జల్లినట్లుగా మే నెలలో తల్లికి వందనం 15 వేల రూపాయలు తల్లులు ఖాతాలో వేయనున్నట్లు చెబుతుండడంతో , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుపై ఎలాంటి ప్రభావము చూపు నందు తెలియాల్సి ఉంది. ఏమైనాప్పటికీ ప్రభుత్వ పాఠశాలల మొనగాడకు గడ్డికాల ఎదురైనట్లే విశ్లేషకులు చెప్తున్నారు ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విచారంగా అభివఅద్ధికి నడుము బిగించాల్సిన సమయము ఆశన్నము అయిందనే చెప్పవచ్చు. ప్రాథమిక పాఠశాలలు కొనసాగించాలి : డి.రాము, యు టి ఎఫ్, విద్యా విషయక అధ్యయన కమిటీ సభ్యులు.

# మహానంది రోడ్డుకు అడుగడుగునా అడ్డంకులే




మహానంది (నంద్యాల) :నివాస్ న్యూస్ ప్రతినిధి బోయలకుంట్ల మెట్ట నుండి మహానంది క్షేత్రం వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర రహదారిని గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఐదు కిలోమీటర్లు పూర్తి చేయగా మిగిలిన మూడు కిలోమీటర్లు వ్యవసాయ కళాశాల నుండి మహానంది క్షేత్రం వరకు రోడ్డు పనులు నిధులు లేక నిలిచిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజవర్గ ఎమ్మెల్యే చొరవతో పాత టెండర్లను పునరుద్ధరించి సుమారు ఏడు కోట్ల 46 లక్షలకు శ్రీశైలం శాసనసభ సభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి జనవరి నెలలో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.కానీ అటవీ శాఖ అధికారులు అనుమతులు లేవని పనులను కొద్దిరోజులు నిలుపుదల చేయడం జరిగింది. మళ్లీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో విషయం తెలియపరచి అసెంబ్లీ లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి రోడ్డు మార్గం కు అడ్డంకులు తొలగించారు. అయితే రోడ్డుకు ఇంకొక వైపు ఉన్న విద్యుత్ స్తంభాలను రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంగా ఉన్నాయని రోడ్డు కాంట్రాక్టర్ తొలగించాలని కోరగా విద్యుత్ శాఖ అధికారులు సుమారు 40 లక్షల మేర ఎస్టిమేషన్ ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగిందని సమాచారం. కానీ మండల విద్యుత్ శాఖ అధికారులకు ఇంతవరకు కూడా ఉన్నతాధికారుల నుండి ఎటువంటి రిప్లై ఉత్తర్వులు రాలేదు అని తెలుస్తుంది. గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ శాఖ వారు కొత్త లైన్లు (33 కెవి) స్తంభాలు రోడ్డు పనులు మంజూరైన తర్వాత రోడ్డు కొలతలు అనుసరించకుండా అడ్డంగా వేయడంలో ప్రజాధనం దుర్వినియోగంచేయడమే అని మండల ప్రజలు విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం తిరిగి రోడ్డు పనులు మొదలు కావడంతో రోడ్డు నిర్మాణ పనులకు గాను టెండర్ నిబంధనలకు లోబడి విద్యుత్ స్తంభాల తొలగింపు జరగాలి. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణం పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా రోడ్డు పనులను అలాగే కొనసాగిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.

ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న అడ్డంకులను తొలగించే విధంగా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ తీసుకొని సజావుగా రోడ్డు నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

# కోర్టు సమస్యల వినతులు వద్దు : ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు (నంద్యాల):నివాస్ న్యూస్ ప్రతినిధికోర్టు కేసులకుసంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే అటువంటి వినతులు తీసుకొని రావద్దని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుధవారం వెలుగోడు పట్టణంలోని తెలుగంగ అతిథి గఅహం ఆవరణలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతి బుధవారం కార్యక్రమం నిర్వహిస్తామని, రెండు రోజులకు ముందు దండోరా వేయిస్తామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలా చేశారని అన్నారు. రాష్ట్రంలో వసతులు అర కొరగా ఉన్నాయని తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం పించన్లు పెంచడమే కాకా ప్రతినెల సజావుగా అందజేస్తుందని అంతేకాక కొత్త పించన్లు త్వరలోనే మంజూరు చేస్తుందని అన్నారు. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని అన్నారు. భూ సమస్యలే అధికంగా ఉన్నాయని అన్నారు. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారపు శేశి రెడ్డి, మండ్లశంకర్ రెడ్డి, మోత్కూరు సుధాకర్ రెడ్డి, రామానాయుడు, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, పాల్గొన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జోడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!

టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.



నివాస్ న్యూస్ సినిమా

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధంచిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.